మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# మన్యంకొండలో రోప్‌వే కోసం స్థలపరిశీలన..




మన్యంకొండ వద్ద రోప్‌వేకోసం స్థలపరిశీలన చేస్తున్న సిబ్బంది

**దేవరకద్ర,డిసెంబరు 20 ప్రభాతవార్త:** జిల్లాలో పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మి వెంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద మంగళవారం రోప్‌వేకోసం స్థలపరిశీలన చేశారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాను సారం సంబంధిత సిబ్బంది ఈ పనులను పరిశీలన జరిపారు. అలాగే అన్నదానసత్రం,కళ్యాణకట్ట నిర్మాణపనులను కూడ సర్వేయర్లు కొలతలు తీసుకొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,రోప్‌వే ఛీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ రంజిత్,ఆర్కిటెక్చర్ బికే.తాటి,టూరిజం ఎస్పీ సమృద్దీన్,డీఈ పర్షవేదిగౌడ్,ఏఈ మధుసూధన్‌రెడ్డి,వర్క్ఇన్స్‌పెక్టర్ రమేశ్,రూరల్ యంపీపీ సుధాశ్రీ,రాఘవేందర్,ఓగులాయపల్లి సర్పంచ్ వెంకటస్వామిలతో పాటు పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పరాలలో రేషన్ బియ్యం పట్టివేత..

- ముగ్గురిపై కేసు నమోదు..
- రేషన్ బియ్యం అక్రమార్కులపై కొనసాగుతున్న దాడులు..
- బెంబేలెత్తుతున్న దళారులు..



పోలీసులు స్వాధీనం చేసుకున్న రేషన్‌బియ్యం బొలేరో వాహనం

***వనపర్తి ప్రతినిధి(కొత్తకోట), డిసెంబర్ 20 ప్రభాతవార్త:*** వనపర్తి జిల్లా కొత్తకోట మండలం అప్పరాల గ్రామంలో సివిల్ సప్లై, పోలీసు అధికారులు సంయుక్తంగా దాడులు జరిపి 77బస్తాల రేషన్ బియ్యాన్ని పట్టుకొని ముగ్గురిపై కేసు నమోదు చేసి బొలేరో వాహనాన్ని సీజ్ చేశారు. గత 2నెలలుగా జిల్లాలో రేషన్ బియ్యం అక్రమ రవాణాపై జిల్లా పోలీసుయంత్రాంగం గట్టి నిఘా ఉంచడంతో ఇప్పటికే పలు కేసు నమోదుచేశారు. రేషన్ బియ్యం అక్రమ రవణా పై పెద్దఎత్తున దాడులు జరగడంతో రేషన్ బియ్యం దళారుల గుండెల్లో రైళ్ల పరిగెడుతున్నాయి. ఏం చేయాలో తెలియక దళారులు బెంబేలెత్తిపోతున్నారు. ఈ సంఘటనకు సంబందించి వివరాలు ఇలా ఉన్నాయి మండల పరిధిలోని అప్పరాల గ్రామానికి చెందిన లక్ష్మన్న మండలంలోని వివిధ గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు మిల్లర్లకు విక్రయిం చేందుకు సోమవారం రాత్రి అప్పరాల నుండి పెబ్బేరుకు తరలిస్తున్న క్రమంలో ప్రాథమిక సమాచారం మేరకు కాపు కాసి వాహనాన్ని పట్టుకొని తనిఖీ చేయగా వాహనంలో 77 బ్యాగ్‌ల బియ్యం ఉన్నట్లు గుర్తించి స్టేషన్ కు తరలించి సివిల్ సప్లయర్స్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో మంగళవారం ఉదయం స్టేషన్‌కు వచ్చిన సివిల్ సప్లయర్స్ అధికారులు వాహనంలో గల బియ్యాన్ని పరిశీలించి రేషన్ బియ్యంగా నిర్ధారించారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న అప్పరాల గ్రామానికి చెందిన లక్ష్మన్నతో పాటు పెబ్బేరు మండలం జానంపేట శివ, బల్‌రామ్ పై సివిల్‌సప్లై అధికారి ఫిర్యదు మేరకు ముగ్గరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# నకిలీ మద్యంపై.. ఉక్కుపాదం..!



- నకిలీ మద్యం తయారు దారులను గుర్తించి కఠినంగా శిక్షిస్తాం ..!
- గుడుంబా, గంజాయి అమ్మకాలపై ఉక్కుపాదంతో అణిచివేస్తాం
- రాష్ట్రంలో ఇప్పటికే గుడుంబా తయారీని సమర్థవంతంగా అరికట్టాము
- నకిలీ మద్యం, గుడుంబా, గంజాయి అమ్మకాలు జరిపే వారిపై పిడి యాక్ట్ కేసులు నమోదు చేయాలని మంత్రి ఆదేశం
- నకిలీ మద్యం కేసులో ఎంతటి వారైనా వదిలేది లేదు
- విచారణ నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలి
- సుమారు రూ. 2 కోట్ల 50లక్షల విలువైన నకిలీ మద్యంను, తయారీకి ఉపయోగించే యంత్రాలను సీజ్ చేసిన ఆబ్కారి అధికారులను అభినందించిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్



సీజ్ చేసిన మద్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 20 ప్రభాతవార్త :** ఒడిశాలో అక్రమంగా తయారు చేసి రాష్ట్రంలో అమ్ముతున్న నకిలీమద్యం రాకెట్‌ను గుట్టురట్టు చేసిన తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ అధికారులను రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో సీజ్ చేసిన నకిలీ మద్యం పెట్టెలను, మద్యం తయారు చేసే యంత్రాలను మంత్రి పరిశీలించారు. సీఎం కెసిఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో నకిలీ మద్యం, గుడుంబా, గంజాయిలను పూర్తి స్థాయిలో అరికట్టేందుకు చర్యలు చేపట్టామన్నారు. రాష్ట్ర ఆబ్కారి శాఖమంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్, నకిలీ మద్యం తయారు చేస్తున్న వారిపై కఠినంగా వ్యవహరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఒడిశాలోతయారు చేసిన నకిలీ మద్యం, యంత్రాలను అత్యంత ధైర్య సాహసాలతో వెళ్లి అరెస్టు చేసిన ఆబ్కారి శాఖ అధికారులను మంత్రి అభినందించారు. నిందితులను గుర్తించి అరెస్టు చేయాలన్నారు. సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయల విలువైన మద్యం సీజ్ చేసిన మద్యంను పరిశీలించారు. ఈ కేసులో 10మంది నిందితులను అరెస్టు చేశారన్నారని విచారణ కొనసాగుతుందని అన్నారు. రాష్ట్ర ఖజానాకు నష్టం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులను మంత్రి సన్మానించారు.



సీజ్ చేసిన మద్యాన్ని పరిశీలిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## మన ఊరు మన బడి పనులను త్వరగా పూర్తి చేయాలి:ఎంఈఓ



***మిడ్జిల్,డిసెంబరు 20 ప్రభాతవార్త :*** మన ఊరు మనబడి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంఈఓ మంజులాదేవి ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం మండలంలోని దోనూరు పిఎస్ పాఠశాల, బాల్యతండా పాఠశాల,లింబ్యతండా పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయలు సమయపాలన పాటించి విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలని తెలిపారు. మధ్యాహ్న భోజనం మెను ప్రకారం అందించి వంటగదులు శుభ్రంగా ఉంచుకోవాలని వంట ఏజెన్సీలకు సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరు పట్టిక, ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించకుంటే వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 20 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వనపర్తి మున్సిపల్ 15వ వార్డు మారెమ్మకుంటకు చెందిన మేదరి వెంకటయ్య కోడలు ప్యార్సాని భార్గవి కి సీఎం సహాయ నిధి నుండి మంజూరు అయిన రూ.16వేల చెక్కును ప్యార్సాని ప్రశాంత్ కు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ కమిటీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్, 15వ వార్డు కౌన్సిలర్ బండారు కృష్ణ, తెరాస వనపర్తి జిల్లా మీడియా కన్వీనర్ దాడి యోగానంద రెడ్డి, తోట శ్రీను పాల్గొన్నారు. ఆపదలో ఆదుకున్న మంత్రి నిరంజన్ రెడ్డికి బాదితురాలి కుటుంబ సభ్యులు దన్యవాదాలు తెలిపారు.

# అన్ని వర్గాలకు అండగా బీఆర్ఎస్ పార్టీ నిలుస్తోంది...

**– నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:**అన్ని వర్గాల ప్రజలకు అండగా, తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన ముందుకు సాగుతుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తెల్కపల్లి మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఈశ్వరయ్య పాటు వార్డు సభ్యులు, మరో 150 మంది నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ జక్క రఘునందన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ముందుకు సాగుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కొనసాగుతుంటే... కాళ్లలో కట్టెలు పెట్టే విధంగా ప్రతిపక్ష పార్టీలు వ్యవహరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఒక పక్క కులాల మధ్య, మతాల మధ్య చిచ్చు పెడుతూ దేశ ప్రజలను గందరగోళం చేస్తున్న బీజేపీ పార్టీకి నూకలు చెల్లే దేశ ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని ఈడీ అని, సీబీఐ అని విచారణ పేర్లతో బీఆర్ఎస్ పార్టీని ఇబ్బంది పెట్టాలని చూస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. గ్రామంలో అభివృద్ధి కోసం అన్ని రకాల కృషి చేస్తానన్నారు. అదే విధంగా గ్రామంలోని సీసీ రోడ్ల నిర్మాణం కొరకు పెద్ద మొత్తంలో మంజూరు చేయిస్తానని తెలిపారు.



పార్టీలో చేరిన నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు కూడా ఖాళీ స్థలం ఉన్న వారికి రూ.3లక్షలు అందజేస్తామని, గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేసే విషయంలో ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు అధికారులతో సమన్వయమై గుర్తించాలన్నారు. తెలంగాణలో దళితబంధు పథకాన్ని అమలు చేస్తూ దళితుల ఆర్థిక పరిపుష్టతకై కృషి చేస్తున్న ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు. రెండో విడత క్రింద వచ్చే దళితబంధు యూనిట్ల విషయంలో కూడా గ్రామానికి ఎక్కువ ఇవ్వడంలో కృషి చేస్తానని తెలిపారు. పార్టీలో చేరిన వారు మాజీ ఎంపీటీసీ జంగయ్య, డీలర్ కృష్ణయ్య, వార్డు సభ్యులు భూపాల్, వడ్డెమాన్ ఈశ్వరయ్య, హైమావతి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుధాకర్‌రెడ్డి భీంరారెడ్డి, బీ.శ్యాంసుందర్‌రెడ్డి, విక్రమ్, భాస్కర్, బండ రాములు, భాస్కర్, జీ.శ్రీను, బాలస్వామి, పరుశరాములు, నాగరాజు, ఎండీ.ఫరీద్, ఎండీ.సలీం, జీ.కాశన్న, వి.హుస్సేన్, హసన్, యాకుబ్, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

## బీచుపల్లిలో పూజలు చేసిన ఉత్తరాది మఠం పీఠాధిపతులు

**ఇటిక్యాల,డిసెంబరు 20 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పవిత్ర కృష్ణానది సమీపంలో వెలసిన బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంగళవారం ఉత్తరాది మఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సత్యాత్మ తీర్థులు సందర్శించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు, ఆలయ ఈఓ మంగళ వాయిద్యాలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో వారిచే ప్రత్యేక పూజలు చేయించగా స్వామివారి ఆశీస్సులు అందుకున్నారు. స్వామివారు హైదరాబాద్ నుండి తిరుపతి వెళుతూ మార్గమధ్యలో ఉన్న బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి ఆలయాన్ని సందర్శించి ఆలయంలో పూజలు చేసి స్వామివారిని దర్శించుకున్నట్లు అర్చకులు తెలిపారు.



ఉత్తరాది మఠం పీఠాధిపతులను బీచుపల్లిలో పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న అర్చకులు

# చిన్నారులను ఆటపాటలకు దూరం చేయవద్దు..

- పిల్లలను ప్రేమతో పెంచాలి
- వచ్చే ఏడాది కళాభారతిలో ఘనంగా బాలోత్సవం
- పిల్లలమర్రి బాలోత్సవంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 20 ప్రభాతవార్త :** మనదేశంలో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు మంచి మార్కులు రావాలని తాపత్రయపడతారని కానీ పిల్లల మనోవికాసానికి కారణమైన ఆటపాటల పట్ల మాత్రం సరైన దృష్టి పెట్టకపోవడం శోచనీయమని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ర్యాంకులపై దృష్టిపెట్టి విద్యార్థులను ఆటపాటలకు దూరం చేయడం సరైన విధానం కాదని మంత్రి పేర్కొన్నారు. విద్యతోపాటు ఆటపాటలు కూడా ఎంతో అవసరమని ఆయన అన్నారు. మహబూబ్‌నగర్, అప్పనపల్లి బృందావన్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన పిల్లలమర్రి బాలోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థుల ప్రయోగాలు, ఆటపాటలు తిలకించి వారిని అభినందించారు. లక్షిత అనే మూడేళ్ల చిన్నారి స్టేజీపై చేసిన నృత్యం చూసి మంత్రి ఎంతో ముచ్చటపడి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున హాజరైన విద్యార్థులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. చాలామంది తల్లిదండ్రులు మార్కులపై దృష్టిపెట్టి విద్యార్థులను తీవ్రమైన ఒత్తిడికి గురి చేస్తారని అమెరికా లాంటి విదేశాల్లో మాత్రం ఈ సంస్కృతికి భిన్నంగా విద్యార్థులను ఆటపాటల్లో అద్భుతంగా తీర్చిదిద్దుతారని ఆయన తెలిపారు. పలు దేశాల్లో పిల్లలను కొడితే కూడా జైల్లో పెడతారని తెలిపారు. విద్యార్థులపై ఒత్తిడి లేకుండా విద్యఅందించేలా చూడాలన్నారు. పిల్లలు బాల్యాన్ని ఆస్వాదించేలా చూడాలని, పెద్దయ్యాక ఎలాగో బాధ్యతల బందీఖానా తప్పదని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నూతనంగా నిర్మిస్తున్న కళాభారతిలో వారం రోజులపాటు బాలోత్సవాలను అంగరంగ వైభవంగా జరుపుకుందామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. పిల్లలమర్రి బాలోత్సవం అధ్యక్షుడు బెక్కెం జనార్ధన్, డా. ప్రతిభ, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు గోపాల్ యాదవ్, ఐఎంఎ ప్రెసిడెంట్ డా. రామ్మోహన్, జిల్లా జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. రాంకిషన్, రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్, డా. ఇందిర, ప్రభాకర్, వెంకటయ్య,వీణ శివకుమార్ పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్



చిన్నారిని అభినందిస్తున్న మంత్రి



బాలోత్సవంలో పాల్గొన్న చిన్నారులు

వార్త విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దినపత్రిక వార్తలో వివిధ మండలాలకు పనిచేయుటకు విలేకర్లు కావలెను.

విలేకరులు కావాల్సిన ప్రాంతాలు

గద్వాల జిల్లా :
గద్వాల ప్రతినిధి, గద్వాల టౌన్,గద్వాల రూరల్,ధరూర్,గట్టు, వడ్డేపల్లి,రాజోలి,మానవపాడు,ఉండవెల్లి, అలంపూర్

అర్హత : ఇంటర్, డిగ్రీ తెలుగు భాషపై పట్టు, సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఇంటర్వ్యూ తేది:
తేది: 22.12.2022 (గురువారం) ఉదయం 11 గం.కు జిల్లావార్త కార్యాలయం, రాజీవ్‌చౌక్, వనపర్తి నందు ఇంటర్వ్యూకు హాజరు కాగలరు.

సెల్: 9948271112,7702532903,9052520899

## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**కల్వకుర్తి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** ప్రజల సహకారంతో కల్వకుర్తి మున్సిపాలిటిని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణ పరిధిలోని 12వ వార్డులోని విద్యానగర్, బ్రహ్మంగారి దేవాలయం ముందు నిర్మిస్తున్న మురుగు కాల్వ, సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు కాల్వ, సీసీ రోడ్డు లేక కాలనీ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా సీసీ డ్రైన్ మరియు సీసీ రోడ్డు నిర్మాణ పనులను చేపడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రాఘవందర్‌గౌడ్, శేఖర్‌గౌడ్, ఏఈ శివకృష్ణ, వర్కాల శివ, మున్సిపాల్ సిబ్బంది మరియు కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.



## ఇంటింటికి గులాభి మొక్కల పంపిణీ

**కల్వకుర్తి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** కల్వకుర్తి మున్సిపాలిటిలోని 7వ వార్డు హరిజన వాడ నందు మున్సిపాలిటి నర్సరీలో పెంచిన గులాభి మొక్కలను మంగళవారం కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు ఇంటింటికి తిరుగుతూ గులాభి మొక్కలను అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గోరటి శ్రీనివాసులు మాట్లాడుతూ మొక్కలను తీసుకున్న వారు అందరు కూఆ మొక్కలను ఎంతో జాగ్రత్తగా భద్రతతో పెంచాలన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు ఆర్పీ జ్యోతి, నాగర్జున, శ్రీకాంత్, శేఖర్, రూప, స్రవంతి, జ్యోతి, అనిత, లక్ష్మి, శశికళ, శైలజ, పార్వతమ్మ, బాలమ్మ, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ఈనెల 26వ తేదీన అయ్యప్ప స్వామి మహాపడి పూజకు మంత్రి సింగిరెడ్డి హాజరు..

**వనపర్తిటౌన్, డిసెంబర్20 ప్రభాతవార్త:** ఈనెల 26వ తేదీ సోమవారం వనపర్తి జిల్లా కేంద్రం లోని శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప మహామండల పడిపూజకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రిని మంత్రి క్యాంపు కార్యాలయంలో అయ్యప్పసేవా సమితి ఆలయ కమిటీ అధ్యక్షుడు బొల్లెంపల్లి నగేష్, సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్, జనుంపల్లి యాదవ్, గురుస్వామి, పాపిరెడ్డి గురుస్వామి, అమరేశ్ గురుస్వామిలు ఆయనను ఆహ్వానించారు. ప్రతి సంవత్సరం పడి పూజలో పాల్గొంటున్నానని ఈ ఏడాది కూడా పూజ కార్యక్రమంలో పాల్గొంటాని మంత్రి నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వనపర్తి నియోజకవర్గ అన్ని మున్సిపల్ చైర్మెన్స్, వైస్ చైర్మెన్, కౌన్సిలర్స్, మార్కెటన కమిటీ అధ్యక్షులు, సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచులు, ప్రజలు, కార్యకర్తలు అందరు పెద్ద ఎత్తున పాల్గొని మహాపడి పూజ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయ్యప్ప సేవా సమితి సభ్యులు మున్సిపల్ వైస్ చైర్మెన్ వాకిటి శ్రీధర్ తెలిపారు.



## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం..

**శ్రీరంగాపురం, డిసెంబర్20ప్రభాతవార్త:** మండలకేంద్రానికి చెందిన యువకుడు రాజేందర్ యాదవ్ (33) మంగళవారం ఆకస్మికంగా మరణించడం జరిగింది. మృతుడికి భార్య 2పిల్లలు ఉన్నారు. వారిది నిరుపేద కుటుంబంకావడంతో విషయం తెలుసుకున్న సర్పంచ్ వినిలారాణి, జడ్పీటీసీ రాజేంద్ర ప్రసాద్ యాదవ్, ఎంపీటీసీ గూడెం ఎల్లస్వామి, బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు నరేష్ నాయుడు మృతుని కుటుంబాన్ని పరిమర్శించి మృతుని అంత్యక్రియల కోసం వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, బీఎస్పీ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తుల దాడిలో ధ్వంసమైన కారు అద్ధాలు...

**వెల్దండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం ఎదుట పార్కు చేసిన కారుపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి కారు అద్ధాలను ధ్వంసం చేశారు. వివరాల్లోకి వెళితే... వెల్దండ మండలం చొక్కన్నపల్లి గ్రామానికి చెందిన బీజేపీ పార్టీ నాయకులు జిల్లెల్ల జంగయ్యయాదవ్‌కు చెందిన బ్రీజ కారును సోమవారం అంబేద్కర్ భవన్ వద్ద పార్కు చేసి కల్వకుర్తికి వెళ్లాడు. పనులు ముగించుకొని పార్కు చేసిన కారు వద్ధకు వచ్చి చూడగా కారు అద్ధాలు ధ్వంసమైనట్లు తెలిపారు. జంగయ్యయాదవ్ స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల్లో పరిశీలించి నిందితులను పట్టుకోవాలన్నారు.




## గర్భవతులకు న్యూట్రిషియన్ కిట్ల పంపిణీ..

**వెల్దండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన న్యూట్రిషియన్ కిట్లను గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని వైద్యాధికారి మౌనిక తెలిపారు. ఈ సందర్భంగా వెల్దండ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మౌనిక మాట్లాడుతూ గర్భవతుల్లో పోషకాల లోపం, రక్తహీనత ఎక్కువగా ఉన్నట్లు గుర్తించిన ప్రభుత్వం న్యూట్రిషియన్ కిట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలో మొత్తం 321 గర్భవతులు ఉన్నారని, బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 25 మంది గర్భవతులకు కిట్లు అందజేస్తున్నట్లు తెలిపారు.



## రైతన్న సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం...

**వెల్దండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ రైతన్న సంక్షేమం కోసం వినూత్నమైన పథకాలు ప్రవేశ పెట్టారని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోళి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం వెల్దండ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గోళి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశంలో కనీవిని ఎరుగని పథకాలను ప్రవేశ పెట్టి దిగ్విజయంగా అమలు పరుస్తున్నారన్నారు. రైతుబంధు, రైతుభీమా వంటి సంక్షేమ పథకాలతో రైతన్నను బలోపేతం చేయడానికి ఈ పథకాలు ఎన్నో దోహదపడుతాయని, ఈ నెల 28 నుంచి రైతుల ఖాతాల్లో రైతు బంధు నిధులు విడుదల చేస్తామని సీఎం కేసీఆర ప్రకటించడం పట్ల గోళి శ్రీనివాస్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో పెద్దాపూర్ సర్పంచ్ గోరటి శ్రీనివాస్, నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, రాజశేఖర్, శివకుమార్, సతీష్, సుమన్, గోపి, శివతో పాటు ఉన్నారు.



## నా జీవితం... ప్రజా సేవకే అంకితం...

**వెల్దండ, డిసెంబర్20, ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలకు సేవలందజేస్తానని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. వెల్దండ మండల పరిధిలోని వివిధ గ్రామాల గిరిజనులు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నప్పటికి నియోజకవర్గ అభివృద్ధిని కాంక్షించే వాడినని, నేడు ప్రజల మధ్యకు వచ్చి సేవలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పర్చడమే తన లక్ష్యమని, ఆ విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఐక్యత ఫౌండేషన్ సేవలను విస్తృత పరుస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షులు పంతులానాయక్, నాయకులు శంకర్‌నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్‌నాయక్, మల్లయ్య, తిరుపతయ్య, కొండలు, గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, జయరాంనాయక్‌తో పాటు తదితరులు ఉన్నారు.



## లే అవులట్ లో ఉన్న పార్కును కుదిస్తే అధికారులపై చట్టరీత్య చర్యలు..

### అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్

**వనపర్తి టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** వనపర్తిలో మొదటి లే అవుట్ వేసిన రాజారామేశ్వర రావు, ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లేఅవుట్ వ్యవస్థను వనపర్తి రాజు కేడీఆర్ నగర్ లో లే అవుట్ వేసి వనపర్తి లో మొట్టమొదటిగా పార్కులను ఏర్పాటు చేసిన విషయం అందరికి తెలిసింది. ఆ పార్కులలో ఉన్న పెద్ద పెద్ద చెట్ల మీద కన్ను పడిన కొందరు నాయకులు అలాగే అక్కడే ఉన్న ఒక హిందుస్థాన్ ఏజెన్సీ వారితో లోపాయికార ఒప్పందం చేసుకొని వారి ఇంటి ముందుకు కంటైనర్ వెళ్లే విధంగా చేయాలంటే అక్కడున్న పెద్ద పెద్ద చెట్లను నరికి పార్కు వద్ద రోడ్డు వెడల్పు చేయాలని పంచాయితీ రాజ్ నిధులు మంజూరు అయ్యాయి కనుక పార్కును చిన్నగా కంటైనర్ మల్లే వీలుగా ఉంటుందని నిర్మాణం చేయడం జరుగుతున్నదనీ అలాంటి అక్రమ నిర్మాణాన్ని ఆపి వనపర్తిలో పార్కుల వ్యవస్థ తక్కువగా ఉన్నందున , ఆ పార్కును లేఅవుట్‌లో ఉన్న విధంగానే ఏర్పాటు చేయాలని, లే అవుట్ మార్చే విధంగానే ఏర్పాటు చేయాలని లే అవుట్ మార్చే, వ్యవస్థ మనకు లేదని ప్రభుత్వం కూడా దాన్ని వ్యతిరేకిస్తుందని కొందరి స్వార్థపరుల జేబులు నింపడానికి చేస్తున్న కార్యక్రమాలను ఆపాలని ఈ సందర్భంగా అచల పక్ష ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు. లే అవుట్ లో ఉన్న పార్కును కుదించి వేస్తే అధికారుల పై చట్టరిత్యా కేసులు వేయబడుతుందని హైకోర్టు అడ్వకేట్ ద్వారా తెలుసుకున్నామని దాన్ని కొరకు పాటుపడతామని వారు తెలిపారు. పార్కును నిబంధనకు విరుద్ధంగా ఒక ఏజెన్సీ తో పాటు ఒప్పందంతో పార్కును దగ్గరగా పంచాయితీరాజ్ నిధులతో చేస్తున్న నిర్మాణాన్ని ఆపాలని పార్క్‌ను వెడల్పు చేయాలని పంచాయితీ ఈఈ మల్లయ్య కి వార్డు ప్రజలతో అచలపక్ష ఐక్యవేదిక వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో అచలపక్ష ఐక్యవేదిక ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, జానంపేట రాములు, నందిమల్ల చంద్రమౌళి, రాష్ట్ర బంజారా యూత్ అధ్యక్షులు శివ నాయక్, వార్డు ప్రజలు వారాల వెంకటేష్, కొండన్న, రవి, మహిళలు ఉన్నారు.


పంచాయితీ ఈఈ మల్లయ్యకు వినతిపత్రం అందజేస్తున్న అచలపక్ష నాయకులు

## అక్రమ కిరాయి వసూలును అరికట్టాలి..

### బీజేపీ వనపర్తి మండల అధ్యక్షుడు ఎ.దేవేందర్

**వనపర్తి రూరల్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** బీజేపీ పార్టీ వనపర్తి మండల శాఖ, పట్టణశాఖ ఆధ్వర్యంలో ఎ.దేవేందర్ అధ్యక్షతన డిస్టిక్ కోఆపరేటివ్ బ్యాంకు ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో అక్రమంగా కిరాయి వసూలు చేసినందుకు షాపింగ్ కాంప్లెక్స్ ఎదురుగానే ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సహకార సంఘం బ్యాంకు ముందు ఉన్నటువంటి 22షాపింగ్ కాంప్లెక్స్‌లో గతకొన్ని సంవత్సరాలుగా అక్రమంగా కిరాయి వసూలు చేసుకొని అదే విధంగా ఒక్కొక్క షాపుని కొన్ని ఒకటి లేదా రెండు సంవత్సరాలు అని లీజుకు ఇచ్చుకొని అడ్వాన్స్‌గా ఒక్కొక్క షాపు వారి దగ్గర లక్షల రూపాయలు తీసుకొని అవినీతికి అద్దం పట్టేట్టుగా సింగిల్‌విండో చైర్మెన్లు వారి యొక్క సొంత ఖాతాలలో వేసుకొని రైతులకు దక్కాల్సినటువంటి ఈ ఖజానాని వాళ్లు వాళ్ల సొంత అకౌంట్‌లో వేయించుకొని కొన్ని సంవత్సరాలుగా అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. ఈ సహకార సంఘం సంబందిత మంత్రి మన వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి కనుక వీరిపై నిజ నిర్ధారణ కమిటీ వేయించి అవినీతికి పాల్పడినటువంటి సింగిల్‌విండో పాలకవర్గాన్ని రద్దు చేయాలని డిమాండ్‌చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ, సబ్బిరెడ్డి వెంకట్‌రెడ్డి, రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, జింకల కృష్ణయ్య, జిల్లా అధికార ప్రతినిధి పెద్దిరాజు, జిల్లా కార్యదర్శి పరుశురాం, శివారెడ్డి, పట్టణ అధ్యక్షులు రామ్మోహన్, జిల్లా ఉపాధ్యక్షులు సీతారాములు, కుమారస్వామి, వనపర్తి రూరల్ మండలంలోని బీజేపీ నాయకులు శ్రీనివాస్ గౌడ్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు వాకిటి సుదర్శన్, బూత్ కమిటీ అధ్యక్షులు కురుమూర్తి, నరేష్, చిలుక నవీన్ సాగర్, రవి, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.


ధర్నా నిర్వహిస్తున్న బీజేపీ మండల నాయకులు

## బాధితుడిని పరామర్శించి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్

**కల్వకుర్తి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మిద్దె రవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. మంగళవారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులతో కలిసి మిద్ధె రవిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. రవి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని, అధైర్యపడవద్ధని భరోసా కల్పించారు. అదే విధంగా మార్చాల గ్రామంలో సీపీఎం నాయకులు దేశం వెంకట్‌రెడ్డి 2వ వర్ధంతి సందర్భంగా కామ్రేడ్ వెంకట్‌రెడ్డి స్థూపానికి, చిత్రపటానికి, మాజీ ఎంపీటసీ కీ॥శే॥ గోరటి సాయమ్మ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రఘుపతిపేట గ్రామ సర్పంచ్ రేణక బాలస్వామి, ఉప సర్పంచ్ నాగరాజు, కల్వకుర్తి మార్కెట్ మాజీ డైరెక్టర్ నిజామొద్ధిన్, తలసాని కిశోర్, గణేష్, తిరుపతి, నరేష్‌గౌడ్, హరీష్‌రెడ్డి, శేఖర్, హసన్, షఫీ, భీమయ్య, ప్రభాకర్, శంకర్, భాస్కర్, ఫౌండేషన్ సభ్యులు శ్రీపతి రాజు, గణేష్, మహమూద్, మహేష్, రవి, రాజు, తేజ, గోరటి యాదగిరి, చంద్రశేఖర్, రమేష్‌నాయక్, రాహుల్ తదితరులు ఉన్నారు.


మిద్ధె రవిని పరామర్శిస్తున్న ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

## ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఆపాలి రైల్వే జియంకు టీఆర్ఎస్ నేతల వినతి

**దేవరకద్ర, డిసెంబరు 20 ప్రభాతవార్త:** దేవరకద్ర రైల్వేస్టేషన్‌లో ఎక్స్‌ప్రెస్ రైళ్ళను ఆపాలని మంగళవారం మహబూబ్‌నగర్ రైల్వేస్టేషన్‌లో దేవరకద్ర మండలం టీఆర్ఎస్ నేతలు రైల్వే జియం అరుణ్‌కుమార్‌జైన్‌కు వినతిపత్రం సమర్పించారు. మహబూబ్‌నగర్‌కు రైల్వే జియం వస్తున్నారన్న విషయం తెలుసుకొన్న దేవరకద్ర మండలం టీఆర్ఎస్ నేతలు అక్కడికి వెళ్ళి వినతిపత్రం సమర్పించారు. ఎక్స్‌ప్రెస్ రైళ్ళు ఆగకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని సమస్యను ఆయనకు వారు వివరించారు. అలాగే దేవరకద్రలో ప్రస్తుతం ఉన్న రైల్వేగేటును అలాగే పునరుద్ధరించాలని కూడ రైల్వే జియంకు ఇచ్చిన వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. దీంతో రైల్వే జియం సానుకూలంగా స్పందించి సాద్యమైనంతవరకు సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యంపీపీ రమాశ్రీకాంత్‌యాదవ్, జడ్పీటీసీ అన్నపూర్ణ శ్రీకాంత్, టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వకెంగూరి శ్రీకాంత్‌యాదవ్, నాయకులు కొండ భాస్కర్‌రెడ్డి, మెడికల్‌షాపు రాము, కొండల్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.


రైల్వే జియంకు వినతిపత్రం అందజేస్తున్న టీఆర్ఎస్ నేతలు

## ఆత్మకూరు, అమరచింత మండలంలో జూనియర్ రెడ్ క్రాస్ సభ్యత్వము..

### రెడ్ క్రాస్ చైర్మెన్ ఖాజా కుతుబుద్దీన్

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** రెడ్ క్రాస్ స్వచ్ఛంద సంస్థ బలోపేతం చేయడానికి డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలలు, యూత్ రెడ్ క్రాస్‌లో ఉన్నత పాఠశాలలో, జూనియర్ రెడ్ క్రాస్‌లో నమోదు చేయవలసిన ఉన్నదని అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఉన్నత పాఠశాలలో 8వ తరగతి నుండి 20వ తరగతి విద్యార్థులను జూనియర్ రెడ్ క్రాస్ లో జాయిన్ చేయాలని దీనికి గాను జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ స్కూల్ టీజీస్టన్ విద్యార్థుల నమోదు కార్యకర్తలను ఆత్మకూర్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్ కి బాధ్యతలు ఇవ్వగా శ్రీనివాస్ ఇంతవరకు మండల విద్యాశాఖ అధికారి భాస్కర్ సింగ్ సూచనల మేరకు 15 పాఠశాలల నమోదు చేయించారు. పాఠశాల నమోదు కొరకు ప్రతి పాఠశాల హెచ్‌జీఎమ్ లేక యాజమాన్యం నుండి రూ.300 లు వసూలు చేసారు. విద్యార్థుల సభ్యత్తం నిమిత్తం ప్రతి విద్యార్థికి రూ.20 చెల్లించి సభ్యత్వం తీయించాలని తెలిపారు. సభ్యత్వము తీసుకున్న విద్యార్థులకు జూనియర్ రెడ్ క్రాస్ గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలల నమోదు చేయింనందుకు మండల విద్యాధికారి భాస్కర్ సింగ్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ లను రెడ్ క్రాస్ చైర్మెన్ అభినందించి వీరిని స్ఫూర్తిగా తీసుకొని జిల్లాల మిగతా మండలాల విద్యాధికారులు వేగవంతం చేయాలని ఖుతుబుద్దీన్ తెలిపారు.


రెడ్ క్రాస్ సభ్యత్వం అందిస్తున్న దృశ్యం

## అమరవీరుల ఆశయ సాధనకై ఉద్యమాలకు సిద్ధం కావాలి..

### సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

అమరచింత, డిసెంబర్ 20 ప్రభాతవార్త: పేదల పక్షాన నిరంతరం పోరాటాలు చేస్తూ అమరులైన వారి ఆశయ సాధన కోసం ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి. జబ్బార్ జిల్లా సీనియర్ నాయకులు ఎండి మహిమూద్ అన్నారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలో దుంపాయికుంటలో సీపీఎం నాయకులు జి.శ్రీనివాస్ 25వ వర్ధంతి సందర్భంగా సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జి.శ్రీనివాస్ బీడీ, హమాలీ, రైతు కూలీ సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తిగా చరిత్రలో నిలిచారని శ్రీనివాస్ హయాంలో ఇండ్లులేని పేదలకు ప్రభుత్వంతో పోరాడి పేదలకు పట్టాలు ఇప్పించిన ఘనత ఆయనదేనని వారు తెలిపారు. ఇండ్లులేని పేదలకు ప్రభుత్వం పట్టాలిచ్చి 25ఏండ్లు గడుస్తున్న ప్రభుత్వం హద్దులు చూపడం లేదని 100 రోజులుగా ఉద్యమం చేస్తున్నా ప్రభుత్వాధికారులు, ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి స్పందించకపోవడం బాదాకరమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం పోరాటాన్ని అణచివేయడానికి ప్రయత్నిస్తున్నారని లబ్దిదారులు ధైర్యంగా ఉండి మన హక్కు సాధించుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల్‌రెడ్డి, సీపీఎం మండల కార్యదర్శి జీఎస్.గోపి, ఆర్.ఎన్ రమేష్, ఎస్.అజయ్, బుచ్చన్న, శ్యాంసుందర్, అనంతమ్మ, పాల్గొన్నారు.


కామ్రేడ్ జి.శ్రీనివాస్ వర్ధంతి సందర్భంగా మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర, డిసెంబరు 20 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం 42 కింటాళ్ళ సోనాధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2342 ధర పలికింది. అలాగే అతి తక్కువగా రూ.2059 ధర పలికింది. అలాగే 17 కింటాళ్ళ ఆముదాలరు రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ ఆముదాలకు అత్యదికంగా రూ.6489 ధర పలికింది. అతితక్కువగా కూడ అంతే ధరపలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

## గుడిశిఖర నిర్మాణం కోసం రూ.1.5లక్షల విరాళం అందజేసిన ప్రశాంత్‌రెడ్డి



**దేవరకద్ర, డిసెంబరు 20 ప్రభాతవార్త:** దేవరకద్రలోని రైల్వేస్టేషన్ బిసి కాలనిలోని ప్రసన్నాం జనేయస్వామి దేవస్థానం శిఖర నిర్మాణం కోసం స్థానిక టీసీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రూ.1.5లక్షల మంగళవారం విరాళాన్ని అంద జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22వ తేదీన క్రైస్తవులకు క్రిస్మస్ విందు ..

**వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు వనపర్తి పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్‌హాల్ లో వనపర్తి నియోజకవర్గ క్రైస్తవులకు క్రిస్మస్ విందు ఏర్పాటు చేయనున్నట్లు ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరు అవుతారని వనపర్తి తహసిల్దార్ రాజేందర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ క్రిస్టమస్ విందుకు వనపర్తి నియోజకవర్గంలోని వివిధ చర్చిల పాస్టర్లు, క్రైస్తవులు హాజరు కావాలని ఆయన తెలిపారు.

## సీసీ రోడ్లు నిర్మించి క్యూరింగ్ మరిచిన కాంట్రాక్టర్..

### సీపీఎం పార్టీ టౌన్ కార్యదర్శి గోపాలకృష్ణ



**వనపర్తిటౌన్, డిసెంబర్20 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుంది. 25వ వార్డులో పీర్లగుట్ట చందాపూర్ రోడ్డువరకు సీసీ రోడ్డు వేశారు. కానీ క్యూరింగ్ మాత్రం వేయలేదు నాలుగు క్రితం వేసిన సీసీ రోడ్డుకు క్యూరింగ్ కోసం వాటర్ లేకుండా ఉంచారని వారు ఆరోపించారు. సీసీ రోడ్ల నిర్మాణం కూడా నాసిరకంగా ఉందని క్యూరింగ్ లేకుండా నాసిరకంగా నిర్మించిన రోడ్లు త్వరగా దెబ్బతింటాయని వారు తెలిపారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే కాంట్రాక్టర్లు ఇష్టం వచ్చినట్లు నాసిరకంగా రోడ్డు నిర్మించి ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్నారని వారు స్పష్టం చేశారు. తక్షణమే సీసీ రోడ్లకు క్యూరింగ్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని నాసిరకంగా రోడ్లను నిర్మిస్తున్న కాంట్రాక్టర్ పై చట్టరిత్యీ చర్యలు తీసుకోవాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## నిజ( ట్రూ అప్) ఛార్జీల భారం ప్రభుత్వమే చేయాలి..

### సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు

**వనపర్తి టౌన్, డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ఏప్రిల్ 1వ తేదీ, 2023 నుంచి విద్యుత్ వినియోగదారులపై మోప తలపెట్టిన నిజ చార్జీల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే మోయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.విజయరాములు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వ్యవసాయ విద్యుత్ పంపుసెట్లకు వినియోగం పెరిగిన మేరకు సబ్సిడీని పెంచకపోవడం వల్లే ఆ లోటు పూ డ్చుకునేందుకు నిజ చార్జీల వసూలుకు విద్యుత్ సంస్థలు సిద్ధమయ్యాయని ఆరోపించారు. 2013-14 లో రూ.9.73లక్షల పంపుసెట్లకు ఏడు గంటలే కరెంటు సరపరాతో వినియోగం 4361.35 మిలియన్ ఉండేదని, రూ. 4300కోట్లు సబ్సిడీ ప్రభుత్వం విద్యుత్ సంస్థలకు చెల్లించలేదని అన్నారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం విద్యుత్ యూనిట్ రేటు వినియోగం పెరిగిందని అన్నారు. పంపుసెట్ల సంఖ్య రూ.26లక్షలకు చేరిందని 24 గంటల సరఫరా ఫలితంగా వినియోగం 20,000 మిలియన్ యూనిట్లకు పెరిగిందని సంస్థలు చెబుతున్నాయని అన్నారు. వీటి ఆధారంగా ప్రభుత్వం సబ్సిడీ పెంచని తప్పు ప్రభుత్వాన్నిదైతే నిజ చార్జీలు వినియోగదారుల నుంచి వసూలు చేయడమేనని విమర్శించారు. 24 గంటలు వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చే గొప్ప పేరు రాజకీయ లబ్ది ప్రభుత్వానికి భారం మాత్రం ప్రజలపైనా అని నిలదీశారు. వినియోగం పెరిగిన మేర విద్యుత్ సంస్థలకు ఇచ్చే సబ్సిడీ పెంచి, ప్రజలపై ట్రూ-ఆఫ్ చార్జీల భారాన్ని తప్పించాలని డిమాండ్ చేశారు. నిజ చార్జీల పేరుతో ప్రజలపై పేరు మోపుతున్నారని అన్నారు.



## సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



భూమి పూజ చేస్తున్న మాజీ ఎంపీపీ గుంత మల్లేష్

**కొత్తకోట,డిసెంబర్20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కనిమెట్ట గ్రామంలో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పనులకు మంగళవారం మాజీ వైస్ ఎంపీపీ గుంత మల్లేష్ భూమి పూజ నిర్వహించారు. ఇటీవలె జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి గ్రామపంచాయితీకి రూ.20లక్షలు మంజూరు కాగా ఆ నిధులతో ఆ కాలనీలో రూ.5లక్షలతో సీసీ రోడ్డు రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. పనులను నాణ్యవంతంగా పూర్తి చేయాలని గుత్తేదారు రవికి ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులుపరమేష్, కోటేశ్వర్‌రెడ్డి,మనుమ్మ, మందబాబు, సురేష్ కుమార్, సుజాత, వెంకట్రాములు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ పర్వేక్షణపై గ్రామ కార్యదర్శులకు అవగాహన



స్వచ్ఛ పర్వేక్షణపై కార్యదర్శులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కొత్తకోట,డిసెంబర్20 ప్రభాతవార్త:** స్వచ్ఛ పర్వేక్షణపై గ్రామ కార్యదర్శులకు ఎంపీడీఓ కార్యాలయంలో కొత్తకోట, మదనాపురం మండలాల గ్రామ కార్యదర్శులకు జిల్లా కోఆర్డినేటర్ రమేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022లో రాష్ట్రంలోనే స్వచ్ఛపర్వేక్షణలో మండలం 16వ స్థానంలో ఉందని ఇప్పుడు 2023 సంవత్సరానికి గాను మెరుగుపడాలని అన్నారు. గ్రామాలలో పారిశుద్ధ్యం పనులను పర్య వేక్షిస్తూ ప్రజలకుమరింత అవగాహన కల్పించారు. మరుగుదొడ్లు, ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని ఆయన సూచించారు. రోడ్లపై నీరు చేరకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీపాదు, ఎంపీఓ, ఉమ్మడి మండలాల గ్రామ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మండలానికి 300 క్రిస్మస్ గిఫ్ట్స్ రాక

**కొత్తకోట,డిసెంబర్ 20 ప్రభాతవార్త:** కొత్తకోట మండలానికి క్రిస్మస్ గిఫ్టులు 300 వచ్చినట్లు తహసిల్దార్ బాల్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింలకు రంజాన్ కానుక, దసరాకు బతుకమ్మ చీరలు, క్రైస్తవుల అతి పెద్ద పండుగ అయిన క్రిస్మస్‌ను పురస్కరించుకొని ఈ గిఫ్టులను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. నూతన సంవత్సరం ముందు క్రిస్మస్ ను, నూతన సంవత్సరం వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూప్రతి ఏడాది వీటిని అందిస్తుందని అన్నారు. పట్టణానికి 150 రాగా, గ్రామల వారీగా బీఆర్ఎస్ నాయకులు పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు.

## బిటి రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు



సర్పంచ్‌లతో మాట్లాడుతున్న సంబంధిత శాఖ ఏఈ

**కోయిల్‌కొండ,డిసెంబరు 20 ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాల బిటి రోడ్ల నిర్మాణానికి నారాయణపేట ఎమ్మెల్యేఎస్. రాజేందర్‌రెడ్డి నిధులు మంజూరు చేయడం జరిగిందని మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బి. కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంబంధిత శాఖ అధికారి బిటిరోడ్ల నిర్మాణానికి సర్వే పనులు నిర్వహించి అంచనా వేయడం జరిగిందన్నారు. బోట్యానాయక్ తండా, బూర్గుపల్లి తండా, దొంగలగుట్ట తండా తదితర తండాలకు బిటిరోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపట్ల ఆయాగ్రామాల సర్పంచ్‌లు,మండలప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## జాతీయ వినియోగదారుల దినోత్సవం ఘనంగా జరపాలి



**గద్వాల టౌన్, డిసెంబరు 20 ప్రభాతవార్త :** ప్రతి సంవత్సరం 24న జరిగే జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని ఘనంగా జరపాలని కోరుతూ జోగులాంబ గద్వాల జిల్లా తెలంగాణ వినియోగదారుల ఫోరం జిల్లా అధ్యక్షులు పరుమాల చిన్నకృష్ణ, ప్రధాన కార్యదర్శి జి. వెంకటేశ్వర్లు మంగళవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్‌ను ఛాంబర్‌లో కలసి వినతి పత్రాన్ని అందజేశారు. అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ ప్రస్తుతం మార్కెట్లోకి అనేక రకాలైన నకిలీలు, కల్తీలు, మోసపూరిత ప్రకటనలు, ఈ కామర్స్ వంటి మరెన్నో విషయాలపై వినియోగదారులను చైతన్య పర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులు మోసపోకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వినియోగదారుల సమస్యలను వినియోగదారుల కమిషన్లు సమర్థవంతంగా పరిష్కరిస్తున్నా యని ఆయన అన్నారు. జిల్లాల ఉన్న ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార సంస్థలు, 24న జరిగే జాతీయ వినియోగదారుల దినోత్సవ వేడుకల్లో అందరు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిసిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాఘవగౌడ్, మీడియా ఇంచార్జి అనిల్ పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

The General Public are here by informed that our clients **Sri. Boorugu Anil Kumar & Sri. Boorugu Anand Kumar** and three others are sons of Late Sri. Burgu Janardhan, During life time of their father Sri Burugu Janardhan had agrl lands In Survey No.352/A. admg ac 00-l3 guntas, Sy No. 353/aa, admg ac 00-24 guntas, Sy.No.356/a, admg ac 00-11, Sy No.357/a, admg ac 00-27 gts, and Sy No.360/a, admg ac 00-11 gts, total land admeasuring acres 2-06 guntas, situated at Tirumalapur Village, Rajapur Mandal, Mahaboob Nagar District. These lands are acquired by their futher as ancestral, and he died leaving his 5 sons, namely, B. Rama Lingaiah, B. Ashok Kumar, B. Rajesh Kumar, B. Anil Kumar & B. Anand Kumar, as such they are legal heirs and successors to the undivided Hindu Joint family property and all the sons of the deceased are having their Legitimate right of 1/5th ahere in the above said lands, but to deptive their rights over te property, their elder brother Rama Lingaiah's son Boorugu Naresh, R/o Thirumalapur Village, has obtained a fraudulent document in his favour, in collusion with Boorugu Srikanth. Recently our clients came to know that the said Boorugu Naresh is trying to sell the said lands to third parties without our clients consent knowl-edge, behind their back, to gain over monetary benefits and to deprive their share of land also. As such the General Public are here by informed and warned that not to enter in to any agreement of Sale, Sale Deed, Agreement Sale-cum-General Power of Attorney or any conveyance Deed with the above said person Boorugu Naresh, S/o. Burugu Rama Lingaiah in respect of above said property. In spite of this public notice and information. If anybody proceeds against this notice, they will be held responsible for the loss or damage arises there on. Hence this Notice.

**M/s. N. Jagan Reddy**
**K. Suresh, G. Narahari &**
**Ch. Rajkumar**
**Advocates**
Off: 11-15-282, Doctors Colony,
Saroor Nagar, Hyderabad-35.
**Cell No.9848175136**


# పార్టీలకతీతంగా ప్రతిఇంటికి సంక్షేమ పథకాలు

**● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ● బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా చేరికలు**



పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

**కెటిదొడ్డి,డిసెంబరు 20 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కెటిదొడ్డి మండల పరిధిలోని కుచినేర్లకు చెందిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. చేరిన వారిలో ప్రధానంగా బిజెపి పార్టీ నాయకులు హరిజన చిన్న హనుమంతు, పెద్ద హనుమంతు, సురేష్, కురువ దేవేందర్, భీమయ్య, నర్సింహులు, సవారప్ప, చిన్న నర్సింహులుతో పాటు మరో 30మంది గులాబీ పార్టీలో చేరారు. బిజెపి పార్టీకి చెందిన నాయకులు బిజెపి పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరిన వారిలో రామకృష్ణ, వీరేష్, జంగిలప్ప,ఆంజనేయులు,కుర్వ వీరేష్, యువరాజ్‌గౌడ్, శివప్రసాద్‌గౌడ్, జనార్ధన్, పెద్దకిష్టప్ప, చిన్న కిష్టప్ప, రజిని జంగమయ్య, నర్సింహులు, శివ, నాగేంద్ర, కురువ లింగప్ప,కురువ మల్లేష్, కురువ నరసింహులు, కురువ ఉరుకుందు, కురువ గురుస్వామి, కురువ భీమయ్య, కురువ సాయన్న,కురువ మహదేవ్ వీరితో పాటు మరికొంతమంది బిజెపి పార్టీని విడిచి బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వీరందరికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కెసిఆర్ నాయకత్వంలో అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పార్టీలకతీతంగా ప్రతిఇంటికి సంక్షేమ పథకాలను అందజేస్తున్న నాయకుడు సీఎంకెసిఆర్‌ని, పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని గర్వంగా చెబుతున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో గుండెల్లో పెట్టుకుని కాపాడుకుంటామని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జడ్పీటిసి రాజశేఖర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు హరిప్రసాద్‌గౌడ్, నరసింహయ్యశెట్టి, కురువ రంగప్ప, కురువ తిమ్మప్ప, మన్సూరు, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎఎస్ఐ సుజాత

**వెల్దండ, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** సమాజంలో నూతన ఒరవడిలో చేపడుతున్న సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎఎస్ఐ సుజాత ఎర్కొన్నారు. మంగళవారం వెల్దండ మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో సర్పంచ్ అంజినాయక్ అధ్యక్షతన ఎఎస్ఐ సుజాత గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నేటి సమాజంలో మనుషులు అత్యాశ, అమాయకత్వం వల్లే చాలా వరకు సైబర్ నేరస్థుల చేతుల్లో మోసపోతున్నారని వారు పేర్కొన్నారు. గతంలో నేరాలు కళ్లముందే జరిగేవని, ప్రస్తుతం పెరుగుతున్న టెక్నాలజీ ప్రకారం మనిషి కనిపించకుండా మోసాలకు పాల్పడుతున్నారని, అలాంటి మోసాలను గ్రహించి మోసపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సైబర్ నేరాల్లో ప్రధానంగా ఆర్థిక, లావాదేవీల్లో ఎక్కువగా జరుగుతున్నాయని, బ్యాంక్, ఎటీఎం, ఇతర ఆన్‌లైన్ షాపింగ్ యాప్స్ అంశాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు ఏర్పర్చుకోవద్దని, అపరిచిత వ్యక్తులు ఉద్యోగాలు ఇస్తామని చెబితే డబ్బులు ఇచ్చి నమ్మి మోసపోవద్దన్నారు. గ్రామాల్లో నూతనంగా ఏర్పాటు చేసిన సైబర్ వాలంటీర్లు గ్రామాల్లోనియువతకు, నిరుద్యోగులకు అవగాహన కల్పించాలని, గ్రామాల్లో జరుగుతున్న మోసాలను, ఇతర అసాంఘీక కార్యక్రమాలను ఎప్పటికప్పుడు స్థానిక పీఎస్‌లకు సమాచారమివ్వాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో విషయాన్ని వ్యాప్తి చేసే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిరాధార వార్తలను ప్రచారం చేస్తే దానిపై శిక్ష పడే అవకాశాలు ఉంటాయన్నారు.కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శంకర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది చంద్రశేఖర్,గోపి, రవి,వార్డు సభ్యులు నరేష్, చిట్టి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలి



బిజినేపల్లిలో బిసిలతో సంతకాలు సేకరిస్తున్న మండల బీఎస్పీ నాయకులు

**బిజినేపల్లి,డిసెంబరు 20 ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిసిలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని కోరుతూ బహుజన సమాజ్ పార్టీ సంతకాల సేకరణ చేపట్టినట్లు మండల బీఎస్పీ అధ్యక్షుడు పానుగంటి రాంచందర్ తెలిపారు. మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ పిలుపు మేరకు మంగళవారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. దేశానికి స్వతంత్రంవచ్చి 76 ఏళ్లు గడుస్తున్నా దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బిసిలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బిసి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయడం లేదన్నారు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం బిసిలను నిర్లక్ష్యం చేస్తూ వారి అభివృద్ధికి నిరోధకాలుగా తయారయ్యారని విమర్శించారు. బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బిసిలకు 70 సీట్లు ప్రకటించనున్న ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీగా కీర్తించారు.బిసిలు అంతా ఏకతాటిపైకి వచ్చిబహుజన రాజ్యాధికారం కోసం జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు జరిగే వరకు ఉద్యమం చేయాలని అన్నారు.కోటి సంతకాల సేకరణలో బీఎస్పీ పార్టీ మండల ఉపాధ్యక్షుడు కావలి మల్లేష్, బహుజన కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటరమణ,మండల నాయకులు శ్రీనివాసులు, యాదయ్య, బాలయ్యలు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ బాలీశ్వర్‌రెడ్డికి సన్మానం



**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 20 ప్రభాతవార్త:** వనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ బాలేశ్వర్‌రెడ్డిని మండల దళిత నాయకులు మంగళవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. మండల పరిధిలోని సోళీపూర్ గ్రామంలో తీనేటి బాలీశ్వర్‌రెడ్డి దళిత వాడల్లో చేస్తున్న సేవలను ప్రశంసించారు. సోళీపూర్ గ్రామంలో దళితులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మాణంచేపట్టిన దళితుల కుటుంబాల్లోవెలుగులు నింపుతున్నారని అన్నారు. నిరంతరం ప్రజా శ్రేయస్సుకు కృషి చేస్తున్ననాయకుడికి వ్యవ సాయ మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ గా ఎంపిక చేసిన మంత్రి నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో తళిత టీఆర్ఎస్ నాయ కులు గౌరిపాక లక్ష్మయ్య,మండల టీఆర్ఎస్ ప్రెసిడెంట్‌మండల దళిత టీఆర్ఎస్ నాయకులు మామిడిరాములు,ఎస్.నరసింహులు, ఉప్పరిపల్లి పరమేశ్వర్, మల్లేష్,రామచంద్రయ్య,నాగన్న,వెంకటయ్య,శ్రీను పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించనున్న న్యాక్ బృందం



కళాశాలలను ముస్తాబు చేస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, డిసెంబర్ 20, ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నెల్లికొండ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 22,23వ తేదీల్లో న్యాక్ బృందం పర్యటించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. నేషనల్ అసిస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (న్యాక్) బృందం సందర్శించి కళాశాలలోని వసతులు, విద్యాపరమైన అభివృద్ధి,బోధనేతర అంశాలతోపాటు కళాశాల విద్యార్థులు సాధించిన అవార్డులు తదితర అంశాలను పరిశీలించి ఐదు సంవత్సరాలకొకసారి జాతీయస్థాయిలో ప్రభుత్వ గుర్తింపు ఇస్తారు.ఇలా గుర్తింపు పొందిన కళాశాలల్లో చదివినవిద్యా కోర్సులకు ప్రభుత్వపరంగా మంచి గుర్తింపు ఉంటుందని,అందులో భాగంగా నాగర్‌కర్నూల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల గుర్తింపు కోసంఅందిన ప్రతిపాదినపై ఈనెల 22,23తేదీల్లో న్యాక్ బృందం క్షుణ్ణంగాపరిశీలించనుందన్నారు.కళాశాలమంచి గ్రేడింగ్ సాధించేందుకు తమ వంతుగా అన్ని రకాల ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

## ఆపదలో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి అండగా నిలిచింది

**● గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ● సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే**



సీఎం సహాయనిధి చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే

**కెటిదొడ్డి,డిసెంబరు 20 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్, గట్టు, కెటిదొడ్డి మండల పరిధిలో వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అందజేశారు. సీఎం సహాయనిధి చెక్కులు అందుకున్న లబ్దిదారులలో ఆంజనేయులు తండ్రి లింగప్పకు చికిత్స నిమిత్తం రూ.3 లక్షల చెక్కును, ఆనంద్‌నాయక్ తండ్రి భాష్యనాయక్‌కు చికిత్స నిమిత్తం 44 వేలు, హనుమంతు తండ్రి పెద్ద హనుమంతుకు చికిత్స నిమిత్తం రూ. 36 వేలు, శ్రీరాములు భర్త హనుమన్నకు చికిత్స నిమిత్తం 24 వేలు, యు. గోపాల్ తండ్రి తిప్పయ్యకు రూ. 14500, భవమ్మ తండ్రి పెద్ద నర్సప్పకు చికిత్స నిమిత్తం రూ. 95 వేలు చెక్కులను అందజేయడం జరిగింది. పేద ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగకరమైన పేద ప్రజలు వైద్యం కోసం ఖర్చు పెట్టిన డబ్బులను సీఎం సహాయనిధి ద్వారా 50 శాతం డబ్బులను రూపంలో లబ్దిదారులకు అందజేయడం జరుగుతుంది. కరోనా కష్ట సమయంలో కూడా పేద ప్రజలకు అండగా నిలిచిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కెసిఆర్ అని పేర్కొన్నారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రిలో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకున్న వారికి లబ్దిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా అందజేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపిపి విజయ్ రాజారెడ్డి, జడ్పీటిసి రాజశేఖర్, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, వైస్ ఎంపిపి రామకృష్ణనాయుడు, వీరన్న, కెటిదొడ్డి మండల సర్పంచ్‌లు, సంఘం అధ్యక్షుడు ఆంజనేయులు, గద్వాల మండల పార్టీ అధ్యక్షుడు రాముడు, సర్పంచ్ వీరన్నగౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రంగారెడ్డి, తిమ్మప్ప, సూరి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానం



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

**వెల్దండ, డిసెంబర్20, ప్రభాతవార్త:** వెల్దండ మండలం హైదరాబాద్-శ్రీశైలం జాతీయ ప్రధాన రహదారిపై గల నారాయణపూర్ గేటు నుంచి గ్రామం వరకు బీటీ రోడ్డు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో మంగళవారం గ్రామ సర్పంచ్ అంజినాయక్ శాలువాలతో సన్మానించి హర్షం వ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ అంజినాయక్ మాట్లాడుతూ రోడ్డు సమస్య ఉందని ఎమ్మెల్యేను కోరిన వెంటనే బీటీ రోడ్డు మంజూరు చేసి ప్రయాణీకుల ఇబ్బందులను తీర్చారన్నారు. బీటీ రోడ్డు మంజూరు చేయడం పట్ల ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు సురేందర్, చిట్టి, నాయకులు బాలు, శ్రీనునాయక్, రవి, శంకర్, గోపి, సంతోష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## శాలివాహన సంఘం మండల అధ్యక్షులుగా వై.శ్రీనివాసులు



శాలివాహన సంఘం మండల అధ్యక్షులుగా ఎన్నికైన వై. శ్రీనివాసులు

**మిడ్జిల్,డిసెంబరు 20 ప్రభాతవార్త:** శాలివాహన సంఘం (కుమ్మర) మండల అధ్యక్షులుగా వై. శ్రీనివాసులు ఎంపికయ్యారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం మహబూబ్‌నగర్ జిల్లా ఆధ్వర్యంలో మిడ్జిల్ మండల కమిటిని ఎన్నుకున్నారు. మండల ప్రధాన కార్యదర్శిగా పర్వతాలు, కోశాధికారిగా రవిందర్, కమిటి సభ్యులను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ శాలివాహన సంఘం అభి వృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.రాజకీయంగా శాలివాహనులు ఎదగాలని పేర్కొన్నారు. అధ్యక్ష పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు బుగ్గన్న, ప్రధాన కార్యదర్శి ఎల్లప్ప,కోశాధికారి రవిశేఖర్, కౌన్సిలర్ కుమ్మరి రాజు,ఉమ్మడి జిల్లా ఉద్యోగసంఘం ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు రాంచంద్రయ్య,యాదయ్య, లింగం,నాగరాజు, మహేష్, దశరథం, అచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్లకు క్రిస్మస్ దుస్తులు పంపిణీ



క్రిస్టియన్లకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 20 ప్రభాతర్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ సమావేశ మందిరంలో తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ కుటుంబాలకు క్రిస్మస్ సందర్భంగా దుస్తులను మంగళవారం తహసిల్దార్ భాను ప్రకాష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రిస్టియన్ ల ప్రముఖ పండుగ అయిన క్రిస్మస్ పండుగ సందర్భంగా దుస్తులను పంపిణీ చేస్తున్నాట్లు తెలిపారు. మండల పరిధిలోని 75మంది క్రిస్టియన్లకు దుస్తులను మంజూరు చేశామని అన్నారు. బతుకమ్మ చీరలు,ముస్లింలకు రంజాన్ తోఫాలు, క్రిస్టయన్లకు క్రిస్మస్ కానుకలు అందజేస్తూ ప్రభుత్వం అన్ని మతాల వారికి సహకరిస్తుందని అన్నారు.చిన్నా పెద్దతేడా లేకుండా తెలంగాణ రాష్ట్రంలోని సర్వమతాలకు ప్రభుత్వం కానుకలు అందిస్తుందని గుర్తు చేశారు. క్రిస్టయన్ సోదరులకు ప్రజా ప్రతినిధులు, క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ సామ్యా నాయక్, పీఎసీఎస్ ఛైర్మెన్ మురళీధర్ రెడ్డి, మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు రాళ్లకృష్ణయ్య, నయాబ్, తహసిల్దార్, మండల పరిషత్ కార్యాలయం సూపర్డెంట్ భార్గవ్ రామ్, పరమేష్, టీఆర్ఎస్ నాయకులువెంకటేష్,పాస్టర్ స్రామాట్,క్రిస్టియన్లు పాల్గొన్నారు.



క్రిస్టియన్లకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

**శ్రీరంగాపురం,డిసెంబర్20 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ఈనెల 25వ తేదీన క్రిస్మస్ పండుగ నిర్వహించనున్న నేపథ్యంలో పేద క్రిస్టయన్ కుటుంబాలకు ఇచ్చే నూతన వస్త్రాలను మంగళవారం గిఫ్ట్‌ప్యాక్ రూపంలో లబ్దిదారులకు చర్చ్ నిర్వహణ పాస్టర్లకు తహసిల్దార్ అబ్రహం లింకన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాఎంపీపీ గాయిత్రి,సర్పంచ్ వినిలా రాణి, ఎంపీటీసీ ఎల్లస్వామి, మండల కో ఆప్షన్ మెంబర్ ఆరిఫ్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించాలి

**కోయిల్‌కొండ,డిసెంబరు 20 ప్రభాతవార్త:** దీర్ఘకాలిక రుణాలను రైతులు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి తోడ్పాటునందించాలని జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సీఈఓ లక్ష్మయ్య రైతాంగానికి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని గార్లపాడ్ సింగిల్ విండో కార్యాలయంలో సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నూతన స్పెషల్ డిపాజిట్ స్కీం, వజ్రోత్సవ స్పెషల్ డిపాజిట్‌స్కీం పథకాలపై రైతులకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమానికి డిసిసిబి బ్యాంకు సీఈఓ లక్ష్మయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బ్యాంకు ద్వారా పంటరుణాలు అందించడమే కాకుండా చదువుకునేందుకు విద్యార్థులకు విద్యారుణాలను అందించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా 51 మందికి పదికోట్ల రూపాయల విద్యారుణాలు అందించడం జరిగిందన్నారు. ద్యా రుణాలతో పాటు గృహ రుణాలు సైతం త్వరలోనే అందించడం జరుగుతుందన్నారు. దేశంతో పాటు విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు విద్యారుణాలు అందించడం జరుగుతుందన్నారు. సహకార సంఘం స్థాయిలో 50శాతం వసూళ్లు ఉండాలన్నారు.అలాంటి సొసైటీలకు దీర్ఘకాలిక రుణాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. బ్యాంకు ద్వారా రైతులకు అందించే వివిధ పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కావలి ఆంజనేయులు, బ్యాంకు అభివృద్ధి అధికారి అశోక్, బ్యాంకు మేనేజర్ భారతి, సింగిల్ విండో కార్యాలయ సీఈఓ శ్రీరాం కుమార్, కార్యాలయసిబ్బంది భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిసిసిబి బ్యాంకు సీఈఓ లక్ష్మయ్య

## స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న గద్వాల జిల్లా కో ఆర్డినేటర్



**మల్దకల్,డిసెంబరు 20 ప్రభాతవార్త :** మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ స్వయంభూ లక్ష్మి వెంకటేశ్వరస్వామి (తిమ్మప్ప స్వామి) బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా స్వామివారిని బిఆర్ఎస్‌వి జోగులాంబ గద్వాల జిల్లా కోఆర్డినేటర్‌కురువపల్లయ్య, ప్రేమలత దంపతులు మంగళవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి రమేష్ శేషవస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.

## నర్సరీలలో బెడ్ల వారీగా బోర్డులు ఏర్పాటు చేయాలి

● డంపింగ్ యార్డులను పరిశీలించి చెత్త సేకరణ చేసి తడి పొడి చెత్తలను వేరు చేయాలి : జడ్పీ సీఈఓ వెంకట్‌రెడ్డి



నర్సరీలలో బెడ్లను పరిశీలిస్తున్న జడ్పీ సీఈఓ వెంకట్ రెడ్డి

**ఖిల్లాఘణపురం,డిసెంబర్ 20 ప్రభాతవార్త:** మండల పరిధిలోని షాపూర్, ఆముదబండ తాండ, కర్ణెతాండ గ్రామాల్లోని నర్సరీలను మంగళవారం జడ్పీ సీఈఓ, మండల ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా జడ్పీ సీఈఓ వెంకటన రెడ్డి మాట్లాడుతూ నర్సరీలలో బెడ్ల వారిగా బోర్డు వారిగా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి బ్యాగ్‌లో విత్తనాలు నాటాలని అన్నారు. షాపూర్ గ్రామ పంచాయితీ యాప్ ఇన్స్పెక్షన్ రికార్డులు తనిఖీ చేసి పంచాయితీ కార్యదర్శికి సూచనలు చేశారు. గ్రామ పంచాయితీలో రికార్డుల నిర్వహణ సక్రమంగా చేయాలని అన్నారు. రికార్డుల నమోదులో అవకతవకలకు పాల్పడకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలలో మిగిలిపోయిన క్రీడా ప్రాంగణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఎంపీఓ రాజు, ఏపీఓ సత్యనారాయణ, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శం



కళ్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే అబ్రహాం

**అయిజ,డిసెంబరు 20 ప్రభాతవార్త:** దేశంలో, ఏ రాష్ట్రంలో లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని ఎమ్మెల్యే అబ్రహాం పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెంకటపురం గ్రామాలలో రూ. 5 లక్షలతో నిర్మాణం చేపట్టిన సిసి రోడ్డు పనులకు భూమిపూజ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే లబ్దిదారులకు చెక్కులు పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అన్నివిధాలా కృషి చేస్తున్నాని ఇందులో భాగంగా ఇప్పటికే అన్ని గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, గ్రామాలకు అంతర్గత రహదారులు నిర్మాణం చేపట్టామన్నారు. అలాగే రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆధ్వర్యంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని ప్రధానంగా రైతుబంధు, రైతుభీమా, దళితబంధు, ఆసరా పింఛన్లు, నిరంతర ఉచిత కరెంటు, కళ్యాణలక్ష్మి పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయన్నారు. గ్రామాల అభివృద్ధి కొరకై పల్లె ప్రగతి కార్యక్రమంలో అనేక అభివృద్ధి కొరకై పల్లె ప్రగతి కార్యక్రమంలో అనేక అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో తహసిల్దార్ లక్ష్మి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షులు బిఆర్ఎస్ నాయకులు సంకాపురం రాముడు, వైస్ చైర్మన్ మాల నరసింహులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలి

● విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఎప్పటికప్పుడు పరిశీలించాలి
● నర్సరీలో నాటిన విత్తనాలకు సరిపడా నీరు పట్టించి మొక్కలు ఏపుగా పెరిగేలా శ్రద్ధ చూపాలి
● వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

**వనపర్తి ప్రతినిధి,డిసెంబర్ 20 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్ వైద్యులకు, వైద్య సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం గోపాల్‌పేట మండలం పొలికెపాడు గ్రామంలో ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించి రికార్డులు తనిఖీ చేశారు. ఆసుపత్రి ఆవరణ గదులు పరిశుభ్రంగా ఉండాలని ఆసుపత్రికి సిబ్బందికి ఆదేశించారు. ప్రతి రోజు ఆసుపత్రికి వచ్చి రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి సేవలందించాలని ఆదేశ్చిఆరు. ఆసుపత్రికి అవసరమయ్యే మందులు ఎప్పటికప్పుడు స్టాక్ ఉంచాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పులు జరిగేలా ఏఎన్ఎం లు, ఆశా కార్యకర్తలు చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి గర్భిణీలకు, పిల్లలకు



క్రీడా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్



పాఠశాలలో విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ ఆశీశ్ సంగ్వాన్

పౌష్టికాహారం అందజేస్తున్నారి లేదా తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో జడ్పీ హైస్కూల్ సందర్శించి విద్యార్థుల హాజరు, బోధన వివరాలు, మధ్యాహ్నం భోజనం తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఆర్బిఎస్కెవై డాక్టర్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్ నిర్వహించారు. విద్యార్థులు చదవడం, బోర్డుపై రాయడం తదితర అంశాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థుల ఆరోగ్య సమస్యలపై వైద్యులు, ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ఎప్పటికప్పుడు పరిశీలించాలని అన్నారు. అలాగే గ్రామంలో నర్సరీని సందర్శించి నాటిన విత్తనాలకు సరిపడా నీరు పట్టించి మొక్కలు ఏపుగా పెరిగేలా నర్సరీ పై నిర్వాహకులు శ్రద్ద చూపాలని అన్నారు. అనంతరం క్రీడా ప్రాంగణం సందర్శించి క్రీడలకు అవసరమయ్యే ఏర్పాట్లను అదనపు కలెక్టర్ పరిశీలించారు. అలాగే వనపర్తి పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో గల గరుడ పుష్కరిణీ బావిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సీపీఓ వెంకట్ రమణ,డీపీఓ సురేష్, జడ్పీటీసీ,సర్పంచ్, వార్డు సభ్యులు, పీఆర్, ఎంపీడీఓ, ఉపాధి హామి సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు,ఏఎన్ఎం,ఆశా వర్కర్లు, మున్సిపల్ కమీషనర్, ఏఈ, శానిటేషన్ అధికారి, ప్రిన్సిపల్, గ్రీన్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

### వేధింపులకు గురైన మహిళలు ఎట్టి పరిస్థితుల్లోనూ..

# సైలెంట్‌గా ఉండవద్దు

● తక్షణమే పోలీస్ షీటీం లేదా డయల్ 100 లేదా 1098కు సమాచారం ఇవ్వండి
● పాఠశాల విద్యార్థులతో జూమ్ మీటింగ్‌లో జిల్లా ఎస్పీ రతన్‌కుమార్

**గద్వాల టౌన్,డిసెంబరు 20 ప్రభాతవార్త:** జిల్లాలో మహిళలు ఎలాంటి వేధింపులకు గురైనా ఎట్టి పరిస్థితుల్లో సైలెంట్‌గా ఉండవద్దని వెంటనే పోలీస్ షీటీంకు లేదా డయల్ 100కు సమాచారం అందిస్తే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ రంజన్ రతన్‌కుమార్ అన్నారు. సమాజంలో లింగ అసమానత సమస్యపై లింగ వివక్షత లేని సమాజం కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ మహిళా భద్రతా విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 03, 2022 నుండి 23 డిసెంబర్ 2022వరకు చేపట్టే కార్యక్రమాలలో భాగంగా షీ టీమ్స్ వారు ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్, చైల్డ్‌లైన్ గద్వాల పట్టణంలోని ఇండో ఇంగ్లీష్ మీడియం స్కూల్, బుర్దపేట ప్రభుత్వ పాఠశాల, నవోదయ పాఠశాలల విద్యార్థినిలతో ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్ జిల్లా ఎస్పీ పాల్గొని విద్యార్థినిలకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విద్యార్థినిలతో మాట్లాడుతూ పాఠశాల, కళాశాలలో ఎవరైనా వేధింపులకు గురైతే ఏ విధంగా ఎవరిని అప్రోచ్ కావాలనే విషయాలు విద్యార్థులు తెలుసుకోవాలని, అందులో భాగంగా పోలీస్ షీటీం నం. 7993939391, డయల్ 100, చైల్డ్‌లైన్ వారికి తెలియజేయాలని, వేధింపుల విషయంలో ఇంట్లో వారికి చెబితే గొడవలు అవుతాయోనని భయం వద్దని అలా భయపడడం వల్లే వారు దానిని ఆసరాగా చేసుకుంటున్నారని అలా కాకుండా షీటీం వారికి తెలియజేయాలని సూచించారు. అలాగే తమ ఇండ్లలో అబ్బాయిలు బయటి అమ్మాయిలతో అలా వేధించిన వారు కూడా తమలాగే అమ్మాయికదా అలా వేధించడం వల్ల ఎంత ఇబ్బంది పడుతదో తమ సోదరులకు తెలియజేయాలనే లేకుంటే అనవసరంగా కేసులు నమోదు అయి జైలుకు వెళ్లడం జరుగుదుందని తెలియజేయాలని అన్నారు. జిల్లాలో చాలా మంది అమ్మాయిలు 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్‌లోనే ప్రేమ వ్యామోహంతో వెళ్లి బాల్య వివా హాలు చేసుకుంటున్నారని దాని ప్రభావం ఆ ఇంట్లో మిగిలిన అమ్మాయిలపై ప్రభావం చూపుతుందని, అమ్మాయిలను పెద్ద చదువులకు పంపాలన్న తల్లిదండ్రులు భయపడి బాల్య వివాహాలకు పూనుకుంటున్నారని ఇది సరైన పద్దతి కాదని బాల్య వివాహాల వల్ల జరిగే పర్యవసానాలను తెలియజేశారు.అమ్మాయిలు బాగా చదువుకుని మంచి భవిష్యత్‌పై దృష్టి సారించాలని, లైఫ్‌లో సెటిల్ అయ్యాక పెళ్లి చేసుకోవాలని తద్వారా ఆరోగ్య సమస్యలు రాకుండా ఉంటాయని అన్నారు. జిల్లాలో మహిళా భద్రతా, సాధికారత కోసం పోలీస్ వారు చైల్డ్‌లైన్, బాలరక్ష వారితో కలిసి పనిచేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలల్లో వేధింపులకు సంబంధించి ఏ చిన్న సంఘటన జరిగిన వెంటనే అలర్ట్ అయి షీటీంకు తెలియజేయాలని, తోటి విద్యార్థులను షీటీం చర్యలు చేపట్టి కౌన్సెలింగ్ చేసి పంపుతుందని అంతేకాని తోటి విద్యార్థులపై కేసులు పెడతారనో, జైలుకు పంపుతారనో భయపడవద్దని విద్యార్థినిలకు సూచించారు. ప్రతి విద్యార్థికి ఒక కోరిక ఉంటుందని అందులో డాక్టర్ కావాలనో, టీచర్ కావాలనో, పోలీస్ కావాలనో అంతకన్నా పెద్దవైన ఐఎఎస్, ఐపిఎస్ కావాలనో ఉంటుందని ఆ లాంగ్ టర్మ్ గోల్స్‌కు పట్టుదల, ప్రణాళిక అవసరం అని ఆ దిశగా విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు. జీవితంలో గొప్ప విజయాలు సాధించిన వారిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. క్రిందిస్థాయి నుండి తను ఎలా సమస్యలను ఎదుర్కొంటూ ఈ స్థాయికి వచ్చానో ఎస్పీ విద్యార్థులకు తెలియజేశారు. వేధింపులకు గురైన వారు ఎట్టి పరిస్థితుల్లోనూ సైలెంట్‌గా ఉండవద్దని, ఎవరైతే తరచు మహిళలను దృష్టిలో ఉంచుకుని పొగడ్తలతో మాట్లాడుతారో వారు మంచివారు కాదని గుర్తించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పాఠశాల,



విడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న ఎస్పీ

కళాశాలలో 5గురితో ఒక కమిటి ఏర్పాటు చేయడం జరుగుతుందని, అందులో షీటీం కూడా ఉంటారని ఆయా ప్రదేశాలలో ఎవరు వేధింపులకు గురైన కమిటి దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మొబైల్స్ వాడకంపై విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని, అవసరం మేరకు మంచి పనులకు మొబైల్స్ వాడాలని, చెడుకు ప్రభావితం కావద్దని అన్నారు. సోషల్ మీడియాతో జాగ్రత్తగా ఉండాలని, సైబర్ నేరాలకు గురి కావద్దని, గురైనట్లు అనిపిస్తే వెంటనే హెల్ప్‌లైన్ నం. 1930కు తెలియజేయాలని సూచించారు. లింగ సమానత్వం అనేది స్త్రీ పోరాటం మాత్రమే కాదని మానవ పోరాటమని, ఆడపిల్ల స్వేచ్ఛగా తిరిగి ఇంటికి రాగలగడంలో సొసైటీ బాధ్యత కూడా ఉందని అన్నారు. లింగ వివక్షతను సమూలంగా నిర్మూలించడం మనమందరం మన ఇంటి నుండే ప్రారంభించాలని అన్నారు. కాలానుగుణంగా లింగ వివక్షత తగ్గుతుందని సమూల నిర్మూలనకు ప్రజలను మరింత చైతన్యపర్చాల్సిన అవసరం ఉందని అన్నారు. కార్యక్రమంలో ఆంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎస్సై కేశవరావు, షీటీం ఎస్సై ఎ.రజిత, బాలరక్ష భవన్ కో ఆర్డినేటర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటి, చైల్డ్‌లైన్ అధికారులు, షీటీం సిబ్బంది, ఆంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## లింగ వివక్ష నిర్మూలనపై అవగాహన

**మహబూబ్‌నగర్ బ్యూరో (నారాయణపేట), డిసెంబరు20 ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ ఎన్.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు షీటీం పోలీసులు జిల్లా కేంద్రంలోని మైనార్టీ జూనియర్ కళాశాలలో లింగ వివక్షత నిర్మూలన, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ నిర్మూలన గురించి, మానవ అక్రమ రవాణా నిర్మూలన, షీటీం సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా షీటీం ఇంఛార్జి ఎస్సై సుధామాధురి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్త్రీ పురుషులంతా సమానమని పురుషులతో పాటు స్త్రీలు ఎదుగుతున్నారని మహిళలు అన్ని రంగాల్లో తమ సత్తా చాటుతున్నారని విద్యార్థులు విద్యార్థి దశలో కష్టపడి బాగా చదువుకోవాలని ఒకగోల్ ఏర్పాటు చేసుకునిదానికనుగుణంగా కష్టపడి చదువుకోవాలని అన్నారు. నేటి సమాజంలో మహిళలు దేనికి తక్కువ కాదని నిరూపిస్తున్నారని, అలాగే జీవితంలో మరింత ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. లింగ వివక్షత నిర్మూలనకు ఇంటినుండే నాంది పలకాలని తల్లిదండ్రులు తమ పిల్లలను ఒకే రకంగా చూడాలని ఆడపిల్లలను ఒకంˇకంగా మగపిల్ల లను ఒకరకంగా వేరుచేసి చూడరాదని ఇంట్లో పిల్లలు సమానత్వాన్ని కలిగి ఉంటే ఆడపిల్లలు అన్ని రంగాల్లో రాణిస్తారని ఎవరైనా లింగ వివక్షతను ఎదుర్కొంటున్నట్లు అయితే తమదృష్టికి తీసుకురావాలని,వారివివరాలు గోప్యంగా ఉంచిసంబంధిత వారికి కౌన్సిలింగ్‌చేయడం జరు గుతుందని తెలియజేశారు. ఎవరు కూడా బాల్యవివాహాలు చేసుకుని భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, బాల్య వివాహాలు, మానవ అక్రమ రవాణా గురించి సమాచారం ఉంటే మాకు తెలియజేయాలని సూచించారు. భవిష్యత్‌లో సైబర్ నేరాలు మానవాళికి పెను సవాలుగా మారుతున్నాయని, సెల్ ఫోన్స్ అవసరం మేరకు ఉపయోగించాలని, ఎవరు కూడా సైబర్ నేరాలకు గురి కావద్దని, తెలియని వ్యక్తుల నుండి వచ్చే మెసేజ్‌లకు రెస్పాండ్‌కావద్దని, బ్యాంక్ అధికారులముఅంటూ ఎవరైనా ఫోన్‌చేసి అకౌంట్ వివరాలు అడిగితే చెప్పవద్దని అలాంటి విషయాలు ఇంట్లో పెద్దలకు తెలియజేయాలని అన్నారు. విద్యార్థులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్ ఎవరైనా చేసిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసకుంటామని తెలిపారు.అలాగే మహిళలు వేధిం పులకు గురైన షీటీం నంబర్ 7901022492కు సమాచారం అందిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని, సమాచారం ఇచ్చిన వారి గోప్యంగా ఉంచుతామని అన్నారు. విద్యార్థులు ఏ అవసరం వచ్చినా పోలీస్ డయల్ 100ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో లెక్చరర్స్, షీటీం పోలీసులు బాలరాజు, లయక్, విద్యార్థులు పాల్గొన్నారు.



షీటీం,100 డయల్ సిబ్బంది



మాట్లాడుతున్న షీటీం ఇంఛార్జి ఎస్సై సుధామాధురి

## వృత్తులు క్రమంగా కులాలుగా మారాయి

● కులవృత్తులపై ఆధారపడిన వారిని ఓటుబ్యాంకుగానే చూశారు
● తెలంగాణ ఏర్పడిన తర్వాతే కులవృత్తులకు న్యాయం జరిగింది
● రాష్ట్ర పర్యాటక, ఆబ్కారి శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్


**మహబూబ్‌నగర్ బ్యూరో,డిసెంబరు 20 ప్రభాతవార్త:** మహనీయుడు జ్యోతిభాపూలె రచనల ప్రకారం వృత్తులే క్రమంగా కులాలుగా మార్పు చెందాయని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. 500ల ఏళ్లకు పూర్వం వివిధ వృత్తులపై ఆధారపడిన వాళ్లంతా ఆయా వృత్తుల ప్రకారంగా కులాలుగా మార్పు చెందారని అన్నారు. సమైక్య రాష్ట్రంలో కులవృత్తులపై ఆధారపడిన వారిని ఓటు బ్యాంకుగానే పరిగణించారని వారికి ఎలాంటి న్యాయం చేయలేదని, తెలంగాణ ఏర్పడిన తర్వాతే కులవృత్తులకు నిజమైన న్యాయం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ పాత పాలమూరు, శివశక్తినగర్ కమాన్ సమీపంలో ఏర్పాటు చేసిన పార్టీలో చేరికల కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ అభివృద్ధి కమిటి అధ్యక్షుడు ఎం. బసప్ప,గౌరవ అధ్యక్షులు డి.కృష్ణయ్య,అశ్విని,రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేష్, ప్రధాన కార్యదర్శి అశ్విని ప్రభాకర్ ఆధ్వర్యంలో వివిధ పార్టీలకు చెందిన సుమారు 300ల మంది మంత్రి సమక్షంలో అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి గులాబీ కండువాలు వేసి మంత్రి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తమ సర్కారు కులవృత్తులకు అన్ని విధాలా అండగా ఉంటున్నదని తెలిపారు. పేదలు కులవృత్తులపై ఆధారపడే వాళ్లు ఎక్కువగా నివసించే పాత పాలమూరులో గతంలో కనీస వసతులు ఉండేవి కాదని 2014 తర్వాత ఈ ప్రాంతంలో కూడా క్రమంగా అభివృద్ధి అంటే



మంత్రిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

ఏంటో తెలుస్తోందన్నారు. త్వరలో సొంత జాగా ఉన్న అర్హులైన పేదలు ఇంటి నిర్మాణం కోసం రూ. 3 లక్షల పథకాన్ని అందిస్తామన్నారు. రూ. 70 లక్షలతో అతిపెద్ద వాషింగ్ మిషన్ లాండ్రీని అందించి స్థానికంగా రజకులకు అండగా నిలిచామని తెలిపారు.నాయిబ్రాహ్మణుల కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయిస్తున్నట్లు వెల్లడించారు. హన్వాడ ఫుడ్‌పార్కు, అమరరాజా బ్యాటరీ పరిశ్రమ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజు, కౌన్సిలర్ తిరుపతమ్మ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు వెంకటేష్, నవకాంత్ శ్రీనివాస్‌రెడ్డి, ప్రశాంత్, మోయిన్ అలీ పాల్గొన్నారు.





బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్